₹ 30

నవంబర్ - 2019

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

87





- చెన్నమనేని హనుమంతరావు జీవనయానం
- అమితాబ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే'
- హైదరాబాద్-ఇంటర్నేషనల్ మహిళలు
- బాల్యం ఓ వరం



ISSN 2581.3188

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 3 పేజీలు: 68

నవంబర్ - 2019

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**జగన్ బాబి**

ఫీచర్ కరస్పాండెంట్
**కట్టా ప్రభాకర్**
8106721111

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**నీరజ**
9030626288

ఫోటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ ఫోటో
**బలుక నిర్మల**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, Sl.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.

# లోపలి పేజీల్లో...



కాళోజీ రామేశ్వరరావు 'షాద్' ............ వి.ఆర్. విద్యార్థి ............ 6
ప్రపంచ విత్తన గిన్నె తెలంగాణ (ఎడిటోరియల్) ............ ఎం. వేదకుమార్ ............ 7
హైదరాబాద్ - ఇంటర్నేషనల్ మహిళలు ............ సంగిశెట్టి శ్రీనివాస్ ............ 9
దాదా నెహ్రూకు ప్రేమలేఖ ............ పరవస్తు లోకేశ్వర్ ............ 13
నూతన సామాజిక ఉద్యమాలు - పర్యావరణ ఉద్యమం ..... డా॥ ఆర్. సీతారామారావు ............ 15
భారత బాలల భవిష్యత్తు ............ దక్కన్ న్యూస్ ............ 20
మూసీనది ప్రక్షాళనకు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి ............ కట్టా ప్రభాకర్ ............ 21
కాకతీయ ప్రధాని మల్లమంత్రి కూచిమంచి శాసనం ............ హరగోపాల్ ............ 23
బ్లాక్ చెయిన్ టెక్నాలజీ..! ............ పుట్టా పెద్ద ఓబులేసు ............ 25
దళిత సాహితీ కవాటి ఎర్ర ఉరిమి పాటలు ............ అంబటి వేణు ............ 28
బాల్యానికి నిరాజనం.. సామాన్యశాస్త్రం ............ ఎస్‌కె. శ్రీహరి ............ 31
చెన్నమనేని హనుమంతరావు జీవనయానం ............ వి. ఎం. ............ 33
స్వేచ్ఛ, సృజన కలగలిస్తే.. చిత్రకళ ............ అనిల్ ............ 37
నాలుగు తరాల నటులకు వారధి దాదాసాహెబ్ అమితాబ్ ..... హెచ్. రమేష్‌బాబు ............ 39
బాల్యం ఓ వరం.. ............ రామకృష్ణ కాంపాటి ............ 43
నందిని సిధారెడ్డి తల్లి రత్నవ్వ ............ దక్కన్ న్యూస్ ............ 45
కొత్తదారులు వేసిన బాల చెలిమి కార్యశాలలు ............ జగన్‌బాబి ............ 47
తెలంగాణ భాషది జీవమున్న భాష ............ దక్కన్ న్యూస్ ............ 49
సామాజికాభివృద్ధిలో ఉపాధ్యాయుడిదే కీలకపాత్ర ............ సయ్యద్ ఖైజర్ భాషా ............ 51
ఎగసిపడిన దళిత కెరటం శాంతయ్య ............ భూతం ముత్యాలు ............ 53
ఆచార్య మాచవరం ఆదినారాయణ ............ సంకేపల్లి నాగేంద్రశర్మ ............ 55
స్వేచ్ఛ ............ నిదానకవి నీరజ ............ 61
ఆదివాసీ గుండె 'చప్పుడు' ............ మూర్తి కె.వి.వి.ఎస్. ............ 63
పుస్తక పరిచయం ............ దక్కన్ న్యూస్ ............ 65

'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# నూతన సామాజిక ఉద్యమాలు - పర్యావరణ ఉద్యమం

**1960**ల నుండి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో నూతన ఆలోచనలు, దృక్పథాలు, చింతనాధారలు మొదలయ్యాయి. వీటిని నూతన సామాజిక ఉద్యమాలుగా వ్యవహరిస్తున్నారు. పలు సందర్భాలలో సామాజిక శాస్త్రవేత్తలు, సామాజిక కార్యకర్తలు ఈ పదాన్ని వాడుతూ ఉన్నట్లు వివిధ సామాజిక ఉద్యమాలను అధ్యయనం చేసిన సామాజిక శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

"Some use the term for those movements which according to them are new; such as, womens, environmental, Identity, Peace movements, ec. For some the new social movements are the result of the issues of the Post-modern Society".

ఆధునికానంతర సమాజ సమస్యల ఫలితంగా నూతన సామాజిక ఉద్యమాలు తలెత్తాయని కొందరు భావించారు, స్త్రీ, పర్యావరణ, గుర్తింపు రాజకీయాలు, శాంతి, మానవ హక్కులు తదితరమైన వాటిని నూతన సామాజిక ఉద్యమాలుగా వ్యవహరించడం పరిపాటి అయ్యింది.



నూతన సామాజిక ఉద్యమాలుగా వ్యవహరింపబడుతున్న వీటికి ఒక ప్రత్యేక లక్షణం ఉంది. ఇంతకు పూర్వ ఉద్యమాలకు 'వర్గం' ప్రాతిపదికగా ఉండేది. ఈ కొత్త ఉద్యమాలు 'వర్గం' ప్రాతిపదికగా ఉద్భవించినవి కావు. ఇవి ఆర్థికాంశాలను ప్రధానంగా ప్రస్తావించవు. అయితే ఆర్థికాంశాలతోటి సంబంధం లేనివి కావు. అదే విధంగా 'రాజ్యాధికారం' అనే భావనతోటి అంతగా సంబంధం గలవి కూడా కావు, "These movements are not class based and they do ot raise economic issues, Nor are they concerned with state power.

దీనిని బట్టి చూస్తే రాజ్యం, అధికారం, ఆర్థికాంశాలు, వర్గం అనే వాటితో ప్రధానంగా ప్రమేయం లేనివాటిని సామాజిక ఉద్యమాలుగా గుర్తించటం జరుగుతున్నది. అయితే ఇవి సమాజంలోని అన్ని వర్గాల వారి ఆసక్తులను పట్టించుకుంటాయి. రాజ్యాధికారం మీద దృష్టి కంటే స్వయం ప్రతిపత్తి కలిగి ఉండటాన్ని ఆశిస్తాయి. వీటి లక్ష్యం సామాజిక పరివర్తన. ఈ ఉద్యమాలు నడిపేవారు సామాజిక న్యాయాన్ని అడిగినంతగా రాజకీయ అధికారంలో భాగం కలిగి ఉండటాన్ని కోరరు.

భారతీయ సమాజంలో ఈ పద్ధతిలో తలెత్తిన ఉద్యమాలలో ప్రధానమైనవి సుందర్‌లాల్ బహుగుణ నాయకత్వంలో వచ్చిన చిప్కో ఉద్యమం, మేధాపట్కర్, బాబాఆమ్టేల సారథ్యంలో నడిచిన నర్మదా బచావో ఆందోళన్‌లు ప్రధానమైనవి. ఈ రెండు ఉద్యమాలు ఇటు భారతదేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా ప్రపంచ గుర్తింపు పొందిన ఉద్యమాలు. ప్రభావశీల ఉద్యమాలు. ప్రకృతిని తమతమ స్వలాభాలకోసం వాడుకోవాలా? లేక మనుగడకోసం ప్రజలు తమ హక్కుగా వినియోగించుకోవాలా? అనే చర్చను ముందుకు తెచ్చింది చిప్కో ఉద్యమం. చిప్కో ఉద్యమం రెండు భిన్న ప్రాపంచిక దృక్పథాలను వెల్లడించింది. ప్రకృతిపై ఆధిపత్యం వహిస్తూ, ప్రకృతిని లాభాలకోసం అతిగా వినియోగించుకోవటం అనేది ఒకటికాగా రెండవది ప్రకృతి పట్ల సహానుభూతి, గౌరవం ప్రదర్శిస్తూ మనుగడకోసం వాడుకోవటం అనేది. ఏది ఏమైనా నూతన సామాజిక ఉద్యమాలుగా పరిగణనపొందిన పర్యావరణ ఉద్యమాలు ఈ క్రింది విషయానికి అమిత ప్రాధాన్యం ఇస్తాయి. అదేమంటే "The theme of man - nature relatioship is central to environmental movements. మనిషి– ప్రకృతిల మధ్య ఎటువంటి సంబంధాలను కలిగి ఉండాలనేదే పర్యావరణ ఉద్యమంలో కీలకం. చిప్కో ఉద్యమంలో 1973 నుండి 1980 వరకు కనీసం డజనుకు పైగా ప్రతిఘటనలు, నిరసనల సంఘటనలు నమోదయ్యాయి. ఈ సంఘటనలలో పాల్గొన్న వారు నిరక్షరాస్యులైన స్త్రీ, పురుషులు, పిల్లలు. వీరంతా సంఘటితమై వ్యాపార ప్రయోజనాలకోసం తమ ప్రాంతంలోని అడవులలోని వృక్షసంపదను నరికి వేస్తున్నప్పుడు చెట్లను కాపాడుకునేందుకు వీరు వాటిని నరికివేయకుండా తాము హత్తుకొని నిరసన తెలిపారు. సహజ వనరుల పట్ల సమాజానికి గల హక్కులను రక్షించుకోవటం అనేది చిప్కో ఉద్యమంగా ప్రఖ్యాతమైంది.

1991లో చిప్కో ఉద్యమం గురించి రామచంద్ర గుహ, 1995 అమితా బావిస్కర్, నర్మదా బచావో ఆందోళన్ గురించి అధ్యయనం చేశారు. వీరు తమ అధ్యయనాలను పర్యావరణ అధ్యయనాలుగా పరిగణింపబడటాన్ని అంగీకరించటం లేదు. పర్యావరణ చరిత్రతో సంబంధం గల పర్యావరణ కోణం కలిగి ఉన్న రైతు ప్రతిఘటనలుగా అభివర్ణించారు.

గిరిజన ఉద్యమాలను అధ్యయనం చేసిన బావిస్కర్ భావించినదేమిటో ఒక విశ్లేషణ ఈ విధంగా తెలుపుతున్నది. "Baviskar (1995) studies the tribals of madya pradesh for using on their relationship with ature and their conflicts over state sponsored development.

అంటే రాజ్యప్రాయోజిత అభివృద్ధికి, ప్రకృతితో ప్రజలకు గల విడదీయరాని జీవన సంబంధానికి మధ్యగల ఆసక్తుల విషయంలో